

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం,17 సెప్టెంబర్ 2025

8 పేజీలు


### రెండు రోజుల పాటు జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో కలెక్టర్లు,ఎస్పీలకు

# సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

**- పాల్గొన్న కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి, ఎస్పీ జి.బిందు మాధవ్**





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** రెండు రోజుల పాటు జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో కలెక్టర్లు, ఎస్పీలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. వృద్ధిరేటుపై రాజీ లేకుండా పని చేయాలని కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశించారు. 15శాతం వృద్ధిరేటు లక్ష్యంగా అంతా పని చేయాలన్నారు. గతపాలకులవల్ల రాష్ట్రం చాలాఅవకాశాలను కోల్పోయిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధనకు మనకు ఉన్న వనరుల్ని వినియోగించుకుని కలెక్టర్లు ముందుకు సాగాలని సూచించారు.అభివృద్ధి-సంక్షేమం-సుపరిపాలనే లక్ష్యంగా కూటమి పనిచేస్తోందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మానవ వనరుల్నిసమర్ధంగా వినియోగించుకునేలా అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు.వన్‌ఫ్యామిలివన్ ఎంట్రప్రెన్యూర్ ,వర్క్ ఫ్రమ్ హోం విధానాలను అవలంబిస్తున్నాం అన్నారు.తాను, పవన్ కల్యాణ్ శాంతిభద్రత లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, 30 శాతం క్రైమ్ రేట్ తగ్గించే లక్ష్యంతో జిల్లాఎస్పీలు,కలెక్టర్లు పనిచేయాలని, సాంకేతికతను పూర్తిస్థాయి లో వినియోగించుకుని ఈలక్ష్యాలను చేరుకోవాలని ముఖ్య మంత్రి చంద్రబాబు సూచించారు.సర్క్యులర్ ఎకానమీలో పోలీసు యంత్రాంగం కూడా

- తరువాయి 2లో..

### విద్యార్థుల సౌకర్యార్థం బస్సు సమయాల్లో

# మార్పులు చేయండి

- అవసరమైతే బస్సుల సంఖ్య పెంచండి
- ఆర్టీసీ అధికారులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సూచన



**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** దూర ప్రాంతాల నుంచి నగరంలోని వివిధ కళాశాలలకు వచ్చే విద్యార్థుల సౌకర్యం కోసం ఆయా రూట్లలో వచ్చే బస్సుల సమయాల్లో మార్పులు చేయాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆర్టీసీ అధికారులకు సూచించారు. ఇటీవల ఒక కార్యక్రమానికి వెళ్లిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మార్గం మధ్యలో ఆగిన ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థినులకు ఉచిత బస్సు సౌకర్యం ఎలా ఉందని అడిగి తెలుసుకునే ప్రయత్నం చేశారు. అయితే విద్యార్థినులుసమయానికి బస్సులు అందుబాటులోకి రాకపోవడంవల్లవారు పడుతున్న ఇబ్బందులను ఆయనకు వివరించారు. ఈవిషయాన్ని పరిగణలోకి తీసుకున్న ఆయన మంగళవారం సాయంత్రం కళాశాల నుంచి రాజమహేంద్రవరం చుట్టు పక్కల గ్రామాల్లోని వారి గమ్యాలకు చేరుకునే

- తరువాయి 2లో..



## మంత్రి సుభాష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ రాహుల్ మీనా

**అమరావతి,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా నూతన ఎస్పీ రాహుల్ మీనా మంగళవారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు పరస్పరం అభినందనలు తెలియజేసుకున్నారు. తొలుత ఎస్పీ రాహుల్ మీనా మంత్రికి పూల మొక్కను అందించగా ప్రతిస్పందనగా మంత్రి సుభాష్ ఎస్పీను దుశ్శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ కోనసీమజిల్లాలోని శాంతిభద్రతలు,ఇతర అంశాలపై తీసుకోవాల్సిన చర్యలపై ఇరువురు కొద్దిసేపు చర్చించారు.

### వైద్య పరీక్షలతో

# రోగాలను జయించవచ్చు..

**పెరవలి పిహెచ్సి, కానూరు పిఎస్సిలో అందుబాటులో ఉన్న వైద్య సిబ్బంది వైద్య పరికరాలపై ఆరా - ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్**



**పెరవలి,మేజర్‌న్యూస్ :** క్రమం తప్పకుండా చేయించుకునే వైద్య పరీక్షల ద్వారా రాబోయే రోగాలను ముందుగానే గుర్తించి రోగాలను జయించ వచ్చునని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ అన్నారు. సెప్టెంబర్ 16 వ తేదీ మంగళవారం పెరవలిమండలంఖండవల్లి గ్రామంలో రవళి స్పిన్నర్స్ ఆవరణలో తనను కలవడానికి వచ్చిన పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందిని, కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందిని పెరవలి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉన్నసిబ్బందివివరాలను, వైద్యపరీక్షల చేయడానికి అందుబాటులో ఉన్న వైద్యపరికరాల వివరాలు అడిగి తెలుసుకు న్నారు.ముఖ్యంగా మహిళలు, చిన్నపిల్లలకు వచ్చే క్యాన్సర్,చైల్డ్‌హుడ్ క్యాన్సర్‌పై విజయం సాధించాలం టే స్క్రీనింగ్‌తోనే సాధ్యం అన్నారు. సమాజంలో జీవన ప్రమాణాలు పెరగడం జీవనశైలిలో మార్పులు

- తరువాయి 2లో..

### అధికారులు, సిబ్బంది సమయానికి

# విధులకు హాజరు కావాలి..

**- గంగవరం మండల పర్యటనలో ఐటీడీఏ పివో స్మరణ్ రాజ్**





**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ప్రతీరోజు సకాలంలో విధులకు హాజరు కావాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్‌రాజ్ ఆదేశాలు జారీచేసారు. గంగవరం మండలంలో ఎంపీడీవో కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బర్త్ వెయిటింగ్ హాల్ పివో మంగళవారం పరిశీలించారు. ప్రతీనెలా ఎన్ని డెలివరీలు చేస్తున్నారు, అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నది, ఎంతమంది బాలింతలు ఉన్నది ప్రాజెక్ట్ అధికారిఆరా తీశారు. అదేవిధంగా జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల, గిరిజన సంక్షేమశాఖ బాలుర ఆశ్రమ పాఠశాల, బాలికల ఆశ్రమ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని ప్రాజెక్ట్ అధికారి

- తరువాయి 2లో..

# విద్యార్థులు నాయకత్వ లక్షణలు పెంపొందించుకోవాలి






**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక సెయింట్ థెరీసా మహిళా స్వయం ప్రతిపత్తి కళాశాలలో ఈ నెల 15,16 తేదీలలో నిర్వహించిన నాయకత్వ శిక్షణ శిబిర ప్రారంభ సమావేశంలో కళాశాల సుపీరియర్ అండ్ కరస్పాండెంట్ మదర్ ఎర్నస్టైన్ ఫెర్నాండేస్ ప్రసంగించారు. ఈ సందర్భ ంగా ఆమె మాట్లాడుతూ మంచి నాయకుడు కేవలం ఆదేశాలు ఇవ్వడమే కాకుండా తన బృంద సభ్యుల అభివృద్ధికి కృషి చేస్తారని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మెర్సీ మాట్లాడుతూ నాయ కత్వ శిబిరం ప్రాముఖ్యతను,ఆవశ్యకతను తెలియజేశారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు సమస్య పరిష్కారం, కమ్యూనికేషన్,సాహస కార్యకలాపాలు, సృజనాత్మకత వంటి వాటిపై దృష్టి సారించాలని పిలుపు నిచ్చారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ సునీల రాణి మాట్లా డుతూ విద్యార్థులకు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడానికి ఇది ఒక అరుదైన అవకాశమని, దీనిని సక్రమంగా ఉపయోగి ంచుకో వాలని సూచించారు. ముంబైలోని ఫోరమ్ ఆఫ్ ఫ్రీ ఎంటర్ప్రైజెస్‌కి చెంది న రిసోర్స్ పర్సన్స్ సచిన్ కామత్,క్లారిసా జతన్నాలు విద్యార్థినులకు రెం డు రోజుల శిక్షణ శిబిరంలో టైం మేనేజ్మెంట్,గోల్ సెట్టింగ్, పాజిటివ్ థింకింగ్,సంభాషణ చతుర్యం,వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలలకు చెందిన సుమారు 80 మంది విద్యార్థులు మరియు సాంఘిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి. రత్న మేరీ,అధ్యాపకులు జోసఫిన్,అనూష,భాగ్య, సంజీవరావు,బాబురావులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీకి నిధులు మంజూరు చేసి ప్రభుత్వ రంగంలో ప్రారంభించాలి



**పాలకొల్లు ,మేజర్ న్యూస్:** మండలం దగ్గులూరులో నిర్మాణం అవుతున్న మెడికల్ కాలేజీకి నిధులు మంజూరు చేసి వెంటనే ప్రభుత్వ రంగంలో పని ప్రారంభించాలని సిపిఎం బృందం డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం మెడికల్ కాలేజ్‌లో జరిగిన పనుల గురించి స్వయంగా పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేట్ రంగాల్లో మెడికల్ కాలేజీలను పిపిపి పద్ధతిలో నిర్మాణం చేయాలని కూటమీ ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని పేదలు, మధ్య తరగతి ప్రజలు మెడికల్ విద్యకు దూరం అవుతారని చెప్పారు. 2 రోజుల కిందట కూటమీ ప్రభుత్వం నిర్ణయం దాదాపుగా వెల్లడించింది అని చెప్పారు. ఇప్పటికీ కార్పొరేట్ రంగంలో విద్య నడుస్తోందని కనీసం పేదలు ఆ సంస్థల గుమ్మాలు కూడా తొక్కే అవకాశం ఉండదని చెప్పారు. 30 నెలలులో పూర్తి చేయవలసిన దగ్గులూరు మెడికల్ కాలేజీ నిర్మాణం ఏడిది పాటు వైసిపి ప్రభుత్వం బాగా చేసిందని,అయితే తరువాత అధికారం చేపట్టిన కూటమీ ప్రభుత్వం ఒక పైసా కూడా ఖర్చు చేయలేదని అన్నారు. ఈ బృందంలో జిల్లా సిపిఎం ప్రధాన కార్యదర్శి జెఎన్వి గోపాలన్, పాలకొల్లు మండలం కార్యదర్శి జవ్వాది శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె జయరాజు,బి జార్జి,కె క్రాంతి కుమార్, సభ్యులు గొల్ల ఏడుకొండలు,టి శ్రీనివాస్, వీరభద్రం, శంకర్ మాణిక్యం ఉన్నారు.

# ఆరోగ్యశ్రీ పథకం కొనసాగించాలి : వైసిపి నేత జోగాడ

**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం బకాయిలు తీర్చని కారణంగా నెట్వర్క్ ఆసుపత్రుల నిర్ణయంతో ఆరోగ్యశ్రీ వైద్య సేవలను నిలిపి వేయడం సబబు కాదని వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు జో గాడ ఉమామహేశ్వరరావు అన్నారు,పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ పథకం ఎంతో మేలు చేసే ఈ పథకం గత వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉండగా ఏ నాడూ ఆరోగ్య శ్రీ సేవలు ఆగలేదని చూస్తుంటే ఈ ఆరోగ్యశ్రీ పథకం విషయంలో పేద ప్రజలకు ఉచిత వైద్యం లేకుండా చేయాలనే ఆలోచనలతోనే చంద్రబాబు ఈ నెట్వర్క్ ఆసుపత్రి లకు బకాయిలు చెల్లించలేదని, చంద్రబాబు నాయకత్వంలో ఈ కూటమి ప్రభుత్వం అదికారంలోకి వచ్చి 15 నెలలోనే రెండు లక్షలు కోట్లు అప్పులు చేసారు. రాష్ట్రంలో ఇంతవరకు ఏ అభివృద్ధి కనిపించడం లేదు పేద ప్రజల ప్రాణాలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వాలపై లేదా అని హెచ్చరించారు.

# అధికారులు, సిబ్బంది సమయానికి విధులకు హాజరు కావాలి

మొదటిపేజి తరువాయి

పరిశీలించడం జరిగింది. ఏజెన్సీలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది రోజు సకాలంలో విధులకు హాజరై ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించాలన్నారు. ముందుగా అంగన్వాడీ కేంద్రంలో బాల బాలికలకు ఆటపాటలతో విద్యపై దృష్టి పెట్టే విధంగా బాల బాలికలకు చదువు నేర్పించాలని సూచనలు చేసారు. అదేవిధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పౌష్టికాహారం బాల బాలికలకు అందించాలన్నారు. గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించడం జరిగింది. ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు విద్యతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం మెనూ పక్కాగా అమలు చేయాలన్నారు. పాలు, గుడ్లు, కూరగాయలు, నిత్యావసర వస్తువులు, కోడి మాంసం వెండర్లు ఏ విధంగా సరఫరా చేస్తున్నది ఆయన ఆరా తీశారు. ప్రతీరోజు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఒకటికి రెండుసార్లు అర్థమయ్యే రీతిలో విద్యను బోధించాలని ఆయన అన్నారు. ఎవరికైనా అనారోగ్యంగా ఉన్న విద్యార్థులకు దగ్గర్లో ఉన్న ఆసుపత్రికి తీసుకు వెళ్లి వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. జిల్లా పరిషత్ హై స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు చేయాలన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు ఏవిధంగా విద్యను బోధించుచున్నది ప్రాజెక్ట్ అధికారి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు అర్థంకాకపోతే తిరిగి మళ్లీ చెప్పమని ఉపాధ్యాయులను విద్యార్థులు అడగాలని ఆయన అన్నారు. అనంతరం గంగవరం మండల పరిషత్ కార్యాలయాన్ని ప్రాజెక్టు అధికారి పరిశీలించడం జరిగింది. ఈ కార్యాలయంలో ఎంతమంది అధికారులు ఉన్నది, ఎంతమంది సిబ్బంది ఉన్నది ముందుగా ఆరా తీశారు. ఈ కార్యాలయంలో ప్రతిరోజు ఏఏ పనులు చేయుచున్నది అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కార్యాలయానికి సంబంధించిన దస్త్రాలను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు అర్హులైన వారందరికీ సకాలంలో చేర వేసే బాధ్యత సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందిపై ఉందని పివో స్మరణ్ రాజ్ అన్నారు.

# విద్యార్థుల సౌకర్యార్థం బస్సు సమయాల్లో మార్పులు చేయండి

మొదటిపేజి తరువాయి

విద్యార్థులను వద్దకు ఆర్టీసీ డిపో మేనేజర్ అలాగే ఇతర అధికారులతో కలిసి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీతానగరం, గోకవరం తదితర చుట్టు పక్కల నుంచి వచ్చే విద్యార్థినులు ఉదయం, సాయంత్రం బస్సు సమయాలను ఒక అర్ధగంట మార్పులు చేయాలని కోరారు. వారి అభ్యర్ధనపై స్పందించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రిమోట్ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు ఎక్కువగా ఉన్న రూట్లలో రోడ్లు సక్రమంగా లేని కారణంగా సమయాల్లో మార్పు చేసి ఒక అర్ధగంట ముందుగా నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. అవకాశాన్ని బట్టి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్టూడెంట్స్ స్పెషల్ బస్సులను ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

# చిర్ల జగ్గిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన శామ్యూల్, హరినాథ్, బాలముని కుమారి



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున కొత్తపేట నియోజకవర్గం నుండి రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ విభాగం జాయింట్ సెక్రెటరీ పలనాటి శామ్యూల్ రెడ్డి జైపాల్ మరియు రాష్ట్ర వాణిజ్య విభాగం సెక్రటరీ కాలకూరి హరినాథ్ మరియు ముమ్మిడివరం నియోజకవర్గం నుండి రాష్ట్ర మహిళా విభాగం అధికార ప్రతినిధి కాశీ బాలముని కుమారిలు ఎన్నికైనారు. వారిని మంగళవారం రావులపాలెం మండలం గోపాలపురం గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆయన స్వగృహం వద్ద పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

# రెండు రోజుల పాటు జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో కలెక్టర్లు,ఎస్పీలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

మొదటిపేజి తరువాయి

భాగం కావాలన్నారు. గ్రీన్ ఎనర్జీకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఈవీలను ప్రోత్సహించాలన్నారు. సోలార్ రూఫ్ టాప్ పెడితే ఎనర్జీ సేవింగ్స్ సాధ్యం అవుతుందన్నారు. క్లీన్ అండ్ గ్రీన్ సంప్రదాయంగా మారాలని ముఖ్యమంత్రిసూచించారు. రోడ్లు,రైల్వేలు, పోర్టులు, ఎయిర్ పోర్టులను సమర్ధంగా వినియోగించుకుని లాజిస్టిక్స్ వ్యయం తగ్గించాలన్నారు. పబ్లిక్‌పాలసీలవల్ల కొన్ని దేశాల భవిష్యత్తు మారిపోయిందన్నారు. త్వరలోనే భారత్ 2వ అతిపెద్ద ఎకానమీగా ఎదుగుతుందన్నారు. శాంతిభద్రతలు పటిష్టంగా ఉంటేనే పెట్టుబడులు వస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. వైద్యారోగ్య రంగంలో ఇక పెనుమార్పులు వస్తాయన్నారు. సంజీవని అందుబాటులోకి వస్తే వైద్యానికి చేసే వ్యయం కూడా తగ్గిపోతుందన్నారు. ప్రస్తుతం వైద్యారోగ్యానికి 20 వేల కోట్లు వ్యయం అవుతుందన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉంటే ఈ వ్యయంలో 30 శాతం తగ్గుతుందన్నారు. జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని, ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. దేశాన్ని నిర్మించే క్రతువులో మీరంతా భాగస్వాములు కావాలని, కలెక్టర్లు, ఎస్పీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. టెక్నాలజీ గేమ్ చేంజర్, దాన్ని సద్వినియోగం చేసుకుంటే నిర్ణయాలు వేగంగా తీసుకోవచ్చుఅని రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నారు. రెండు రోజుల పాటు జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి, ఎస్పీ జి.బిందు మాధవ్ పాల్గొన్నారు.

# వైద్య పరీక్షలతో రోగాలను జయించవచ్చు..

మొదటిపేజి తరువాయి

రావడంతోఅసంక్రమిత వ్యాధులు పెరుగుతున్నాయని అధిక రక్తపోటు,మధుమేహంతో పాటు ఈరోజుల్లో క్యాన్సర్ కేసులు కూడా గణనీయంగా నమోదు అవుతున్నాయని అన్నారు. వీటికి ఒకే ఒక పరిష్కారం ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చుకోవడం మరియు తరచుగా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం అన్నారు. ముఖ్యంగా చాలామందికి ఒకఅపోహ ఉందని ఈవ్యాధులు కొందరికె వస్తాయి నాకు రావని అపోహలు వదిలేయాలని ఆయన హితవు పలికారు. రాష్ట్ర ప్రజలందరూ ముందుకు వచ్చి ఈ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ముఖ్యంగా మహిళలు మొహమాటం మరియు బిడియంతో వెనుకంజు వేయకుండా ఆరోగ్య సిబ్బందికి సహకరించాలన్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు చేపట్టనున్న ప్రత్యేక కార్యక్రమం స్వస్థ నారి స్వశక్త పరివార్ అభియాన్ పథకం గురించి ఎమ్మెల్సీ రవీంద్రనాథ్ కు వివరించారు. మహిళల ఆరోగ్యం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయుష్ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న ప్రత్యేక కార్యక్రమమే స్వస్థ నారీ స్వసక్త పరివార్ అభియాన్ పథకమని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలోనూ స్థానిక వైద్య సిబ్బంది సహకారంతో ఆరోగ్య శిబిరాలు నిర్వహించి మహిళలకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి మంత్రి దుర్గేష్ తో పాటు రావలసిందిగా ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ ను కోరారు. ఈ కార్యక్రమంలో పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజనాల ప్రసాద్, సూపర్వైజర్ యు రాజేష్ బాబు, కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హేమరాజు, సూపర్వైజర్ దుర్గాప్రసాద్, పెరవలి మండలం లైన్స్ క్లబ్ సెక్రటరీ సలాది ఉదయభాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక సేవలు ప్రశంసనీయం - స్వామీజీ





**కాకినాడ, మేజర్ న్యూస్ :** మధ్వ సభ చేస్తున్న ఆధ్యాత్మిక సేవలు ప్రశంసనీయమని ఉత్తరాది మఠాధిపతులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ అన్నారు. రెండు రోజులు నిమిత్తం నగరానికి చేరుకున్న స్వామీజీకి కమిటీ కార్యదర్శి కోపెల్ల శేషగిరిరావు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలుకుగా సుసర్ల చలపతిరావు స్వగృహంలో ఉత్తరాది మఠ సంస్థాన పూజా కార్యక్రమం వైభవంగా స్వామీజీ నిర్వహించారు. తొలుత స్వామీజీకి డాక్టర్ సుసర్ల వెంకటరమణ దంపతులు పూర్ణకుంభంతో స్వాగతం పలుకుగా సుసర్ల చలపతి ఏర్పాటుచేసిన ప్రత్యేక పుష్పమార్గంపై స్వామీజీ వచ్చారు. అనంతరం మధ్వసభ కు స్వామీజీ చేరుకొని భక్తుల నుండి పాదపూజ కార్యక్రమాన్ని స్వీకరించి ముద్ర ధారణ చేశారు .అందరికీ ఫల మంత్రాక్షిత లతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా స్వామీజీకి విశేషంగా నూతన వస్త్రాలను చిల్లరికి హనుమంత ఆచార్, యాతగిరి పరశు రామాచార్ దంపతులు పాదపూజ చేసి సమర్పించుకున్నారు .సభ ప్రాంగణంలో రావి చెట్టులో ఏర్పడిన తేనె పుట్ట నుండి ప్రత్యేకంగా సేకరించిన తేనెను స్వామీజీకి అందజేశారు. స్వామీజీ కార్యక్రమ సందర్భంగా ఏర్పాటుచేసిన ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమంలో హనుమంత ఆచార్ ట్లాడుతూ ఉత్తరాది మఠ సంస్థాన పూజలోని అర్చమూర్తుల వివరాలను వివరిస్తూ బ్రహ్మ కరార్చిత మూల రామదేవుడు తోపాటు దిగ్విజయరామ మూల సీత ప్రసన్న విట్టల లా ఇలా భగవద్రూపాలను వివరించారు. రామాయణ భారత భాగవతాలలో విశేషాలను వివరిస్తూ మన్యుసూక్త మహిమను వివరించారు. కమిటీ సంయుక్త కార్యదర్శి డాక్టర్ యా తగిరి పరశురామ్ మాట్లాడుతూ మధ్వమత వైభవాన్ని వివరిస్తూ ప్రతి ఒక్కరూ నిత్య కర్మలు ఆచరించడంలో అశ్రద్ధ చేయవద్దని కోరారు .మధ్వసభ అధ్యక్షులు స్వర్గీయ రాచూరి రాఘవేంద్ర స్వామి ఆశయాలకు అనుగుణంగా ప్రస్తుత కమిటీ వ్యవహరించడమే కాక స్వామీజీల పర్యటనను దిగ్విజయం చేయడానికి ఎంతో శ్రమించి ఏర్పాట్లు చేశారని భక్తులందరూ సద్వినియోగం చేసుకోవడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు.

కాకినాడ మరియు పరిసరాల మధ్వ గృహస్థల కోసం కమిటీ అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని వాటిలో అందరూ పాల్గొనవలసిందిగా కోరారు .వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తూ అందులో సంధ్యావందనం దేవతార్చన మరియు స్త్రీల పూజా విధానాలపై ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మఠ దివాన్ సుధా పండితులు శశి ఆచార్, రాజమండ్రి ఉత్తరాది మఠాధికారి సుధా పండి తులు విజయ సింహా ఆచార్, కమిటీ కార్యదర్శి కోపల్లె శేషగిరిరావు, ఉపాధ్యక్షులు తాడూరి రంగారావు, సంయుక్త కార్యదర్శి డాక్టర్ పరశు రామ్, కోశాధికారి వేముగంటి నరసింహారావు, కార్యవర్గ సభ్యులు రాచూరి శేషగిరిరావు, జాకీర్దారి ప్రేమ్ కుమార్, ఉదయగిరి శేషగిరిరావు, మధ్వ పురోహితులు యాతగిరి మద్వేష్ తోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు కమిటీ తరపున స్వామీజీని ప్రత్యేక పుష్పమాలతో ఘనంగా సత్కరించారు.

# బాలికల రక్షణ అందరి బాధ్యత



**కాకినాడ,మేజర్న్యూస్ :** సమాజం ఎంత అభివృద్ధి చెందుతున్నా ఆడపిల్లలకు మాత్రం కష్టాలు తప్పడం లేదని బాలికలకు రక్షణ కల్పించ వలసిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా బాలల సంక్షేమ శాఖఅధికారి సిహెచ్.వెంకట్రావుపేర్కొన్నారు.రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. బాలికల రక్షణ కోసం 'సంకల్ప్' అనే కార్యక్రమం కింద వారం రోజులు పాటు బాల్యవివాహాలు, పరువు హత్యలు, ఆడపిల్లలకు చదువు ముఖ్యం అనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పేద, మధ్యతరగతి ఇళ్లల్లో ఆడపిల్లలు, మగ పిల్లలను వేరువేరుగా చూస్తున్న వైనాలు ఇంకా మారకపోవడంతో ఆడపిల్లలు చదువుల్లో వెనకపడుతున్నారని అన్నారు. భ్రూణహత్యలు ఎక్కువైపోయాయని అన్నారు. కానీ ఆడపిల్లలే కుటుంబ శ్రేయస్సు కోసం నిరంతరం తపిస్తారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పలుసంక్షేమ పథకాలు అందిస్తున్నందున ఆడపిల్లలను బాగా చదివించాలని వెంకట్రావు తెలిపారు. ఈకార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# దస్తావేజు లేఖర్ల నూతన కార్యవర్గం ఎన్నిక




**- ఈ నెల 19,20వ తేదీల్లో దస్తావేజు లేఖర్లు పెన్‌డౌన్**

**అమలాపురం,మేజర్న్యూస్ :** డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం దస్తావేజు లేఖర్ల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద మంగళవారం సమావేశం జరిగింది. దస్తావేజు లేఖర్ల సంఘ గౌరవ అధ్యకక్షులుగా గుంటు ఫణిప్రసాద్, ప్రెసిడెంట్‌గా జిన్నూరి సురేష్, వైస్ ప్రెసిడెంట్‌గా వెణుతురుపల్లి సుబ్బు, సెక్రటరీగా పందిరి హరి, ట్రెజరర్‌గా గుమ్మళ్ళ నరేష్, జాయింట్ సెక్రటరీగా దుర్గేష్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని దస్తావేజు లేఖర్లు అందరూ అభినందించారు. అనంతరం అమలాపురం సబ్ రిజిస్ట్రారు పరిధిలోని దస్తావేజు లేఖర్లు సమావేశం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా సాఫ్ట్‌వేర్ 2.0లో జరుగుచున్న రిజిస్ట్రేషన్లకు సంబంధించిన సమస్యలు, ఒ.టి.పి. తదితర సమస్యలపై చర్చించారు. అలాగే 2.0లో రిజిస్ట్రేషన్‌ల సమస్యలపై నెల్లూరు తదితర జిల్లాలో వివిధ సమస్యలపై ఆందోళలను, పెన్‌డౌన్ నిరసన కార్యక్రమాలపై చర్చించారు. ఈ నెల 19,20వ తేదీలలో అమలాపురం సబ్ రిజిస్ట్రారు కార్యాలయ పరిధిలో లేఖర్లు అందరూ పెన్‌డౌన్ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఈ నిరసన కార్యక్రమానికి దస్తావేజు లేఖర్లు, క్రయ విక్రయదార్లు సహకరించాలని దస్తావేజు లేఖర్లు కోరారు.ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖర్ల కన్వినర్ మట్టపర్తి రాము, కడలి సత్యనారాయణ, సిహెచ్. వెంకట రామయ్య, వీరవల్లిపాలెం భూషణం, బొర్రా వెంకటేశ్వరరావు, యల్లమిల్లి, బుజ్జి, పృథ్వి శ్రీవు, సిరిపల్లె మూర్తి, గుప్పి, సుబ్బయ్య, కె.మహేష్, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## తూరంగి ఇంటి పన్నుల అవకతవకలపై దర్యాప్తు ఎప్పుడు?

**- మాజీ ఎంపిటిసి త్రిమూర్తులు**



**కాకినాడ రూరల్,మేజర్న్యూస్ :** కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామపంచాయతీలో ఇంటి పన్నుల వసూల్లో అవకతవకలు జరిగాయని పత్రికలలో కథనాలపై గత మేనెలలో గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కి గ్రీవెన్స్ ఫిర్యాదు చేశారు.ఐతే నేటికీ నాలుగు నెలలు కావస్తున్నా జిల్లా పంచాయితీ అధికారి ఎటువంటి దర్యాప్తు చేయకు ండా కాలయాపన చేస్తున్నారని పలువురు గుసగుసలాడుతున్నారు. పంచాయతీరాజ్ మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ తన శాఖలో అవినీతి అధికారులకు తావు లేదని స్పష్టంగా చెబుతున్నా, కాకినాడ జిల్లా పంచాయతీ అధికారి ఈ మేరకు చర్యలు తీసుకోవడంలో వెనుకంజ వేస్తున్నారు. ఇప్పటికైనా తూరంగిలో ఇంటి పన్నుల విషయంలో జరిగిన అవకతవకలపై సత్వరం దర్యాప్తు జరిపించి సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకుని లబ్ధిదారులకు న్యాయంచేకూర్చాలని తూరంగి జనసేన నాయకులు,మాజీ ఎంపీటీసీ వాసంశెట్టి త్రిమూర్తులు పత్రికముఖంగా విజ్ఞప్తి చేశారు.

## జర్నలిస్ట్ చంద్రశేఖర్‌పై దాడికి పాల్పడ్డవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- దాడిని ఖండించిన ఎంపి సానా సతీష్ బాబు కార్యాలయ సిబ్బంది**



**కాకినాడ,మేజర్న్యూస్ :** సీనియర్ జర్నలిస్ట్, మృదుస్వభావి చంద్రశేఖర్‌పై మత్తులో ఉన్న దుండగులు చేసిన దాడిని ఎంపీ సానా సతీష్ బాబు కార్యాలయ సిబ్బంది తీవ్రంగా ఖండించారు. అహోబిల హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఆయనను ఎంపీ ఆఫీస్ ఇంచార్జ్ మేకా లక్ష్మణమూర్తి, పి.ఎ.గౌరిశంకర్ పరామర్శించి మాట్లాడుతూ, ప్రజల సమస్యలను నిరంతరం వెలుగులోకి తెస్తున్న విలేఖరిపై దాడి దారుణమన్నారు. పోలీసులు చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని, జర్నలిస్టులపై ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

## నాయి బ్రాహ్మణ సంఘ అధ్యక్షునిగా నాగబాబు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్ష ఎన్నికలు వెంకటరత్నపురంలోగల గా ం దీ, బ,ˊ వ న్లో జరిగినవి.మెలిపాక నాగ సత్యనారాయణ అనే నాగబాబు ఏడు ఓట్ల ఆధిక్యంతో జిల్లా అధ్యక్షులుగా ఘన విజయం సాధించినట్లు ఎన్నికల కమిటీ ప్రకటించింది.ఈసందర్భంగా నూతనముగా ఎన్నికైన నాగబాబు మాట్లాడుతూ ఓటు వేసి గెలిపించిన వివిధ మండలాల మరియు పట్టణాల అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలియజేశారు.గెలుపులో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేశారు. భవిష్యత్ కార్యాచరణ అతిత్వరలో ప్రకటిస్తానని తెలియజేశారు. జిల్లాలో ఉన్న అందర్నీ కలుపుకుని నాయిబ్రాహ్మణ కుల అభివృద్ధికి సంఘ అభివృద్ధికి నావంతు పాటుపడతాననిఅన్నారు.ఈ కార్యక్రమంలో స్వయంవరపు వీరభద్రరావు, పొట్నూరి అప్పారావు, సుందరపల్లి వి.వి.యస్. గోపాలకృష్ణ, కొమ్మన అమ్మన్న, తమిరి నాగేశ్వరరావు, మల్లువలస విష్ణుచక్రం,దోమాడసూరిబాబు, అల్లవరపు శ్రీను, కోట ఉమా అచ్యుత రమణ, గుణ్ణంపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఓజోన్ పొర పరిరక్షణ అందరి భాధ్యత..డా.డి.సునీత




**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల రసాయన శాస్త్ర విభాగ అధ్యాపకులు ఎస్.రాజేష్ ఆద్వర్యంలో ప్రపంచ ఓజోన్ పొర పరిరక్షణ దినం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మంగళవారం నిర్వహించిన ఈకార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.డి.సునీత ఓజోన్ పొర పరిరక్షణ గూర్చి విద్యార్దులకు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. ఓజోన్ పొర అనేది సుమారు భూమికి 15 నుండి 35 కిలోమీటర్ల ఎత్తులో కనిపిస్తుందని, భూమి స్ట్రాటో ఆవరణంలో ఉండి, సూర్యుని నుండి వచ్చే హానికరమైన అతినీలలోహిత వికిరణాన్ని గ్రహించి, జీవులను కాపాడే ఒక రక్షణ కవచం అని ఓజోన్ అణువులు వాతావరణంలోని ఆక్సిజన్‌తో అతినీలలోహిత కాంతి చర్య జరపడం వల్ల సహజంగా ఏర్పడతాయన్నారు. క్లోరోఫ్లోరోకార్బన్‌లు వంటి వాయువులు ఈ పొరను దెబ్బతీయడం వల్ల ఓజోన్ రంధ్రం ఏర్పడిందని , అయితే అంతర్జాతీయ ఒప్పందాల వల్ల ఇది కోలుకుంటోందని, క్లోరోఫ్లోరోకార్బన్‌లు ఏరోసోల్ స్ప్రేలు, కొన్ని రకాల ఫ్రిజ్‌లు, పరిశ్రమలు, మోటారు వాహనాల నుండి వెలువడే కాలుష్యం వల్ల ఓజోన్ పొర దెబ్బతింటుందన్నారు. ఓజోన్ పొర క్షీణించడం వల్ల చర్మ క్యాన్సర్,కంటి శుక్లాలు (క్యాటరాక్ట్స్), చర్మం వృద్ధాప్యం వంటి ఆరోగ్య సమస్యలు వస్తాయని,అలాగే పంటలకు, సముద్ర జీవులకు కూడా హాని కలుగుతుందని, ఓజోన్ పొరను దెబ్బతీసే పదార్థాల వాడకాన్ని తగ్గించడానికి 1987లో ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు మాంట్రియల్ ప్రోటోకాల్‌పై సంతకం చేశాయన్నారు. పర్యావరణానికి హానిచేయని ప్రత్యామ్నాయాలను ఉపయోగించడం, సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించడం, విరివిగా మొక్కలు నాటడం, చెట్లను నరకకుండా చూడటం వంటివి చేయడం ద్వారా ఓజోన్ పొరను రక్షించడంలో ఉపకరిస్తాయి అన్నారు. ఓజోన్ పరిరక్షణలో అందరం భాగస్వాములమై భావి తరాలకు మంచి మనుగడ వాతావరణం ఏర్పరిచే టట్లు చేయాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె వేంకటేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.ప్రయాగ మూర్తి ప్రగడ, అధ్యాపకులు డా. మదీనా, డా. శివ ప్రసాద్, శ్రీ లక్ష్మి, వీరభద్ర రావు, డా. బంగార్రాజు, సతీశ్, కుమారి మేరీ రోజలీనా, పుష్పా, అధ్యాపకేతర సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్ :** పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైనసమాజం సాధించుకోవచ్చునని పెద్దాపురం డిప్యూటి ఎంపిడిఓ జి.శేఖరరెడ్డిఅన్నారు.మంగళవారం పెద్దాపురం మండలంలోని ఆర్.బి.పట్నం గ్రామంలో ఆయన పర్యటించి గ్రామ ప్రజలకు తడి–పొడి చెత్తను వేరు చేయడం, సక్రమంగా నిర్వహించుకోవడం ఎంత ముఖ్యమో తెలిపారు. ఇంటి స్థాయిలోనే చెత్త వర్గీకరణ చేయడం వల్ల గ్రామం శుభ్రంగా, ఆరోగ్యకరంగా మారుతుందని, పరిశుభ్రతలో ప్రతీ ఒక్కరి బాధ్యత అవసరమని, ఆయన తెలిపారు. అలాగే గ్రామాభివృద్దిలో ప్రజల పాత్ర ఎంతో ముఖ్యమని, ప్రతీఒక్కరూ ముందుకు వస్తే శాశ్వత పరిశుభ్రత సాధ్యమవుతుందని తెలిపారు. దీనిలో భాగంగా గ్రామస్థులకు అవగాహన కల్పించి, పరిశుభ్రతపై చైతన్యం కల్పించారు. గ్రామంలో పలు వీధులలో ఆయన తిరిగి చెత్త సేకరణను పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ సెక్రటరీ ఎ.ఎస్.ఫణికుమార్, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## అన్నవరప్పాడు వెంకన్న ఆలయంలో తలనీలాలు, కొబ్బరి చెక్కల నిర్వహణకు వేలం పాట



పెరవలి,మేజర్‌న్యూస్ : అన్నవరప్పాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సెప్టెంబర్ 16వ తేదీ మంగళవారం కొబ్బరి చెక్కలు ప్రోగు చేసుకునే హక్కుకు మరియు తలనీలాలు ప్రోగు చేసుకునే హక్కుకు రెండుసంవత్సరముల కాలపరిమితికి గాను సంవత్సరం వక్కింటికి వేలంపాట చొప్పున దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులు ఆదేశముల మేరకు జి.సత్య వరప్రసాద్ తనిఖీదారి వారి పర్యవేక్షణలో గ్రామస్తులు,భక్తులు,పాటదారుల సమక్షంలో టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించారు. ఈ వేలంపాటలో సంవత్సరం ఒక్కంటికి కొబ్బరి చెక్కల పాటకు రూ 706000/–లకు తలనీలాలు తీసుకునే హక్కుకు రూ.71,000 లకు హెచ్చు పాటగా వచ్చియున్నది. మంగళవారం జరిగిన వేలం పాటల వల్ల గత సంవత్సరము కంటే రూ 2,73,500 లు అధిక ఆదాయం స్వామివారికి సమకూరినది అని ఆలయ కార్యనిర్వహణ అధికారి మీసాల రాధాకృష్ణ మేజర్‌న్యూస్‌కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,పాటదారులు,భక్తులు పాల్గొన్నారు.

## ఇచ్చిన పట్టాలకు స్థలాలు చూపించాలంటూ వినతి



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** సామర్లకోట పట్టణ పరిధిలోని బలుసులు పేటకు చెందిన సుమారు 120 మందికి గత ప్రభుత్వంలో ఇళ్ల పట్టాలను మంజూరు చేసారానీ, కానీ ఇప్పటి వరకు ఇంటి స్థలం చూపించడం లేదని 13వ వార్డు కౌన్సిలర్ నేతల హరిబాబు అన్నారు. మంగళవారం తహాసిల్దార్ చంద్రశేఖర్‌రెడ్డికి ఇళ్ల స్థలాల లబ్ధిదారులతో వారి ఇబ్బందులపై వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ బలుసుల పేటకు చెందిన సుమారు 120 మంది దళిత ప్రజలకు లేఅవుట్ –4, లే అవుట్ –9లో ఇళ్ల స్థలాలు మంజూరైనట్లు పట్టాలు ఇవ్వడం జరిగిందని, వారికి ఇళ్ల స్థలాన్ని చూపించి ఇంటిని నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా తహాసిల్దార్‌కు లబ్ధిదారులతో కలసి ఇచ్చిన వినతి పత్రం అందజేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రి దంత వైద్యులుగా సుబ్రహ్మణ్యేశ్వరరావు



పెద్దాపురం,మేజర్‌న్యూస్ : పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రి దంత వైద్యులు (డిప్యూటి డెంటల్ సర్జన్)గా డా.బి.వి. ఆర్.ఎస్.ఎస్. సుబ్రహ్మణ్యేశ్వరరావు విధులలో చేరారు.ఈయన తాళ్ళరేవు ప్రభుత్వ ఆసుపత్రి నుంచి పదొన్నతిపై డిప్యూటి డెంటల్ సర్జన్‌గా పెద్దాపురం రావడంజరిగింది.బాధ్యతలు స్వీకరించిన డా. బి.వి.ఆర్.ఎస్.ఎస్. సుబ్రహ్మణ్యేశ్వరరావును పలువురువైద్యులు, ఫార్మసిస్ట్ కమలకుమారి, హెడ్‌సిస్టర్ బి.రమాదేవి, పద్మజ,వైద్య సిబ్బంది చలపతి,రాజా,జగపతి, స్టాఫ్ నర్సులు మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందించినవారిలో ఉన్నారు.

### ముక్కమల మహాశక్తి పీఠంలో

### సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2 వరకు దసరా ఉత్సవాలు

**– శ్రీ శ్రీధర్ స్వామీజీ దంపతులే స్వయంగా దీక్ష వహించి ఉత్సవాల నిర్వహణ**



**పెరవలి, మేజర్ న్యూస్ :** ముక్కామల గ్రామంలో వేంచేసిన శ్రీ ముక్కమల మహాశక్తిపీఠంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర శ్రీ దేవీ శరన్నవరాత్రులు అత్యంత శక్తివంతంగా, పూజ్య స్వామీజీ దంపతులే స్వయంగా దీక్ష వహించి, నిర్వహిస్తున్నారు కావున యావన్మంది భక్తులూ ఈ మహోత్సవంలో పాల్గొనవలసిందిగా శ్రీ శ్రీధర్ స్వామీజీ ట్రస్ట్ నిర్వాహకులు తెలియజేశారు. శ్రీ దేవీ శరన్నవరాత్రులు సెప్టెంబర్ 22 వ తేదీ నుండి అక్టోబర్ 2 వతేది వరకూ అఖండ వైభవోపేతంగా జరుగుతాయని వారు తెలియజేశారు. ఈ సమయంలో విచ్చేసిన భక్తులకు శ్రీ ముక్కమల మహా క్షేత్ర శ్రీ అన్నపూర్ణేశ్వరీ నిత్యాన్నదాన సమాజం వారు ఉచిత అన్నప్రసాదాన్ని అందించుచున్నారు ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు.

## కాకినాడ ఐడిఏ మరియు ఆదిత్య ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఆదిత్య కళాశాలలో ప్రపంచ “ఓజోన్” దినోత్సవం



కాకినాడ,మేజర్‌న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల( స్వయం ప్రతిపత్తి) ఎన్ఎస్ఎస్, కాకినాడ ఐడిఏ సంయుక్త ఆధ్వర్యంలో “ఓజోన్ పొర సంరక్షణ” మీద వక్తృత్వ పోటీలు నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవివిఎల్ నాయుడు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల మాట్లాడుతూ చిన్న చర్యలు పెద్ద మార్పులకు దారితీస్తాయని, ప్రకాశవంతమైన రేపటి కోసం ఈ రోజు నుంచే ఓజోన్ పొరను రక్షించే కార్యాచరణ చేపట్టాలని కోరారు. ప్రపంచ ఓజోన్ దినోత్సవం 2025 యొక్క థీమ్ “సైన్స్ నుండి గ్లోబల్ యాక్షన్ వరకు”అని,ఈ థీమ్, ఓజోన్ క్షీణతపై శాస్త్రీయ పరిశోధనలు ఎలా ప్రపంచవ్యాప్త విధానాలను మరియు విజయవంతమైన అంతర్జాతీయ సహకారాలను రూపొందించాయో, ముఖ్యంగా మాంట్రియల్ ప్రోటోకాల్‌తో, హైలైట్ చేస్తుందని తెలిపారు. డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఓజోన్ పొరను రక్షించడానికి ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని, ఓజోన్ రక్షణ కోసం మొక్కలను నాటడం మరియు ఓజోన్ భద్రత గురించి ఇతరులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత మన పై ఉందని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఐడిఏ వైద్య బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు.ఈకార్యక్రమంలో ఐడిఏ సభ్యులు డాక్టర్ శ్రీ వల్లి,డాక్టర్ సాయి కార్తీక్,వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్‌ఇన్చార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టితేజేశ్వర రావు, డిఅశ్విని మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# యువతా...ఇదేమి నడత...!

**- మైనర్లే డ్రైవర్లు... మద్యానికి బానిసలు**
**- అర్థరాత్రి వరకు వీధులలో ఘర్షణలతో వీరంగం**
**- ప్రశ్నించిన వారిపై దాడులకు వెనుకాడని క్రూరత్వం**
**- గ్రూపులుగా జతకట్టి సినిమా స్టైల్ గ్యాంగ్ వార్**
**- పోలీసులు ఎన్ని చర్యలు చేపట్టినా ఫలితం శూన్యం**




**పిఠాపురం, మేజర్ న్యూస్ :** దేశానికి వెన్నెముకగా, సమాజం పట్ల బాధ్యతతో నడవాల్సిన యువత నేడు చెడు మార్గాలలో ప్రయాణిస్తుంది. పోలీసుల హెచ్చరికలను సైతం పట్టించుకోకుండా... తల్లి దండ్రుల ఆవేదనను అర్థం చేసుకోకుండా... చిన్న చిన్న విషయాలకు కూడా ఘర్షణ పడుతూ, దాడులకు, దొంగతనాలకు పాల్పడుతూ తరచూ వివాదాలలో చిక్కుకోవడం ఇప్పుడు పరిపాటిగా మారింది. చిన్న వయసులోనే మద్యానికి అలవాటు పడడం ఇప్పుడు ఒక ట్రెండ్ గా యువత భావించడం ఆందోళన కలిగించే అంశం. మైనర్లే డ్రైవర్లుగా మారి... అధిక స్పీడుతో వాహనాలను సైతం నడుపుతూ... ద్విచక్ర వాహనాలపై విన్యాసాలు చేస్తూ తమకు ఎదురు లేదన్న రీతిలో చెలరేగిపోవడం నిత్యం కనిపించే దృశ్యాలుగా మారిపోయాయి. అర్ధరాత్రి వరకు కాలనీల వీధులు మరియు ప్రధాన జంక్షన్ లలో గుంపులు గుంపులుగా చేరి వీర విహారం చేస్తూ... మద్యం మరియు ఇతర మత్తు పదార్థాలను సేవిస్తూ... ఘర్షణలకు దిగడం, ఇదేమిటని ప్రశ్నించిన వారిపై దాడులకు పాల్పడడం ఇప్పుడు ఒక ఫ్యాషన్ గా మారిపోయింది. ఈ విధానం ఇప్పుడు ప్రజలను, మహిళలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసే అంశంగా మారిపోయింది. ఇలా పదుల సంఖ్యలో గ్రూపులుగా జత కట్టడంతో... ఒక గ్రూపులోని వ్యక్తికి మరో గ్రూపులో వ్యక్తితో చిన్నపాటి ఘర్షణ జరిగినా అది గ్యాంగ్ వార్ గా మారిపోయి రెండు గ్రూపులు దాడులు చేసుకునే పరిస్థితిలు నిత్యం కనిపిస్తున్నాయి. వీరంతా పేరు మోసిన రౌడీలు కాదు, పాత కక్షలు ఆస్తి తగాదాలు అంతకన్నా లేవు. కానీ వీరంతా యువకులే... ఈ గ్యాంగ్ లలో ప్రధాన పాత్ర మైనర్లదే కావడం ఆవేదన కలిగించే అంశం. చిన్న చిన్న విషయాలకు ఆగ్రహావేశాలకు లోనై తీవ్రమైన దాడులకు పాల్పడడం ఇప్పటి యువత మరియు మైనర్ల లోని క్రూరత్వాన్ని చాటి చెబుతుంది.

**-ఈజీ మనీ కోసం అలవాటు పడి..**

కొంతమంది యువకులు మరియు మైనర్లు ఒక అడుగు ముందుకేసి ఈజీ మనీ కోసం అలవాటు పడి దొంగతనాలకు పాల్పడడం నిత్య కృత్యంగా మారిపోయింది. భవిష్యత్తుపై దృష్టి పెట్టి వివిధ రంగాల్లో నైపుణ్యాన్ని సంపాదించుకోవలసినవారు. కనిపించిన ద్విచక్ర వాహనాన్ని, సెల్ ఫోన్‌లను, పర్సులను చిటికెలో మాయం చేయగల నైపుణ్యాన్ని సంపాదిస్తున్నారు అంటే అతిశయోక్తి కాదు. మద్యం, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల రవాణాలోనూ, వినియోగంలోనూ, యువత, మైనర్లదే పై చేయి కావడం, గగుర్పాటుకు గురిచేసే అంశం.

**-ప్రశ్నించిన వారిపై దాడులు..**

అర్ధరాత్రి వరకు వీధులలో నడి రోడ్డుపై విచ్చలవిడిగా ప్రవర్తిస్తూ... ఇదేమిటిని ప్రశ్నించిన వారిపై తీవ్రమైన దాడులకు పాల్పడడం, వీరిలో ఎక్కువగా మైనర్లే ఉండడం, ప్రస్తుత తీవ్ర అసహజ ప్రవర్తనకు అద్దం పడుతుంది.

**-పోలీసులు హెచ్చరించినా..యువత జర జాగ్రత్త అంటూ...** పోలీసులు హెచ్చరించినా, తగు చర్యలు చేపట్టినా తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తూ... సమాజం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, తల్లిదండ్రుల మాటలను సైతం పెడచెవిన పెట్టి గ్రూపులుగా జతకట్టి గ్యాంగ్ వార్లు నడిపిస్తూ అర్ధరాత్రి వరకు వీధులలో స్వైర విహారం చేస్తూ మద్యం మరియు ఇతర మత్తుపదార్థాలు సేవిస్తూ... సిగరెట్లు కాలుస్తూ విచ్చలవిడిగా ప్రవర్తించడం పరిపాటిగా మారింది. సంఘంలో సమాజంలో బాధ్యత మెలగాల్సిన యువత, తమ కనీస వయసును కూడా మర్చిపోయి విచ్చలకు విడిగా ప్రవర్తిస్తున్న మైనర్లకు తగిన విధంగా పోలీసులు తమదైన శైలిలో హితబోధ చేసి తగిన చర్యలు చేపట్టాలని, రాత్రి వేళల్లో గస్తీని మరింత పెంచాలని, అర్ధరాత్రి వరకు నడిరోడ్డుపై వీర విహారం చేసే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## క్లీన్ సామర్లకోటలో అందరూ భాగస్వాములు కావాలి



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** స్థానిక పిఎం శ్రీ మున్సిపల్ హైస్కూల్ అయోధ్య రామపురంలో ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయిరామ కృష్ణ ఆధ్వర్యంలో స్వచ్ఛత పక్వాడ పక్ష ఉత్సవాల్లో భాగంగా తొలి రోజు ఉపాధ్యాయులు విద్యార్థులుచే స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. అదేవిధంగా ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని పాఠశాల సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాలమేరకు ఈ నెల చివరి వరకు వివిధ కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు స్వచ్ఛత పై అవగాహన కల్పించనున్నట్లు హెచ్ ఎం సాయి రామకృష్ణ తెలిపారు. ఓజోన్ పరిరక్షణ అవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే జి భవాని, సిహెచ్ లక్ష్మీ దుర్గ ,శిరీష, శివకుమార్, ఎన్ హరినాథ్,బబిత,నిర్మల,బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు

## అంధకారంలో ఆత్రేయపురం బస్టాండ్



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఆత్రేయపురం మండల కేంద్రంలో ఉన్న బస్టాండ్‌లో గత ఐదు రోజులుగా అంధకారం నెలకొంది. దీంతో విద్యార్థులు ప్రయాణికులు చీకట్లో బిక్కుబిక్కుమంటూ ఉండాల్సి వస్తుంది. దీనికి సంబంధించిన కరెంట్ బిల్లు కట్టకపోవడంతో సంబంధిత అధికారులు విద్యుత్ కలెక్షన్ తొలగించారు. నేటి వరకు బిల్లు చెల్లించకపోవడంతో పునరుద్ధరణకు నోచుకోలేదు. అధికారుల దృష్టికి తీసుకువెళ్తున్న అదిగో ఇదిగో అనడం తప్పించి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఆర్టీసీ అధికారులు ఇప్పటికైనా కలుగజేసుకుని కరెంట్ బిల్లు కట్టి విద్యుత్ పునరుద్ధరించాలని కోరుతున్నారు.

## ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 అంగీకార్ - 2025



**అమలాపురం, మేజర్ న్యూస్ :** భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 అంగీకార్ బ్రౌజర్ ని నేడు మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి సొంతింటి కల నిజం చేసుకోవాలనుకునే వారికి, సొంత స్థలం ఉండి, రేషన్ కార్డు కలిగి ఉన్నావారికి ఈ పథకం వర్తిస్తుందని పేర్కొన్నారు. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక లక్ష, కేంద్ర ప్రభుత్వం 1.50 లక్షలు విడతల వారిగా ఇవ్వనుంది. దేశంలో ఇల్లు లేని అర్హత గల లబ్ధిదారులు ఉండకూడదని ముఖ్య ఉద్దేశంతో ఈ అంగీకార్ కార్యక్రమంలో వివిధ రకాలుగా ప్రచారాన్ని కల్పించి అర్హులైన వారందరికీ ఇల్లు నిర్మించుకునే అవకాశం కల్పించాలని హౌసింగ్ పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఢిల్లీలో సెప్టెంబర్ 4వ తేదీన ప్రారంభించారు. అందులో పీఎం ఏవై 1.0 లో పూర్తికాని ఇంటి లబ్ధిదారులకు వారి వారి ఇల్లు త్వరగా పూర్తి చేసుకోవాలని తెలియపరచడం. పిఎంఏవై 2.0కు సంబంధించి ఇల్లు లేని మిగిలిన అర్హత గల లబ్ధిదారులకు ఈ స్కీం ద్వారా ఇల్లు మంజూరు చేయడం జరుగుతుంది. పిఎంఏవై 1.2 స్కీము నందు ఇల్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారులందరికీ పిఎం సూర్య ముఫ్త్ బిజిలి యువజన ప్రయోజనాలపై అవగాహన కల్పించి లబ్ధి పొందేలా చేయడమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్, టిడ్కో స్పెషలిస్ట్ డా. డి.లలిత కుమారి మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పళ్లాలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్‌గా మద్దింశెట్టి



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** వానపల్లి గ్రామానికి చెందిన శ్రీ పళ్లాలమ్మ తల్లి అమ్మవారి దేవస్థానం పాలకమండలి సభ్యులుగా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆలయ చైర్మన్‌గా మద్దింశెట్టి ఆదినారాయణ ను ఎన్నుకున్నారు. దీంతో ఈయన చైర్మన్‌గా మూడుసార్లు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఎమ్మెల్యే తనయుడు బండారు సంజీవ్ సమక్షంలో దేవస్థానం ఈవో పాలకవర్గం చేత ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం జరిగిన సమావేశంలో బండారు సంజీవ్ మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గంలో ప్రాముఖ్యత కలిగిన దేవాలయాల్లో వానపల్లి పళ్లాలమ్మ తల్లి ఆలయం విశిష్టత కలిగిందని,చుట్టుపక్కల ప్రాంతాల వారికి ఎంతో నమ్మకం కలిగిన అమ్మవారిగా గుర్తింపు పొందారని సంజీవ్ అన్నారు. నియోజకవర్గంలో వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానంతో పాటు వానపల్లి పళ్లాలమ్మ తల్లి దేవాలయాన్ని కూడా అభివృద్ధి చేయాలన్న ఆలోచనతో ఎమ్మెల్యే సత్యానంద రావు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని వానపల్లి గ్రామానికి తీసుకుని వచ్చి స్వర్ణ గ్రామంగా ఎంపిక చేయడం వలన గ్రామాన్ని ఆలయాన్ని అభివృద్ధి చేయుటకు ఆస్కారం ఏర్పడిందని ఎమ్మెల్యే సత్యానంద రావు కృషి ఫలితమేనని సంజీవ్ అన్నారు. త్వరలో అభివృద్ధి పనులు కార్యరూపం దాల్చుతాయని సంజీవ్ తెలిపారు. పాలకవర్గ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లి భీమారావు,తెదేపా మండల అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్,ముత్యాల బాబ్జి,కంఠంశెట్టి శ్రీనివాసరావు,ధరణాల రామకృష్ణ,గుబ్బల మూర్తి,బండారు వీరబాబు,పాలూరి జయప్రకాష్ కూటమి నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### ధవళేశ్వరం గ్రామంలో

## పడకేసిన పారిశుధ్యం

**- మున్సిపాలిటీ స్థాయిలో ఉన్నా శానిటేషన్‌లో వెనుకబాటు**



**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లాలో మేజర్ పంచాయతీ అయిన ధవళేశ్వరం లో పారిశుధ్య పరి స్థితి అధ్వాన పరిస్థితుల్లో ఉంది. అది కూడా కలెక్టర్ ఇలాకాలో విస్తీర్ణపరంగా, జనాభాపరంగా మున్సిపాలిటీ స్థాయిలో ఉన్నా పారిశుధ్యంలో మాత్రం వెనుకబడి పోయింది. చిన్నపాటి వర్షానికే చెత్త తొలగించక రోడ్లపై నీరు ప్రవహించే పరిస్థితి ఏర్పడుతోంది.

**-శానిటేషన్ సిబ్బంది కొరత ప్రధాన కారణం...** గ్రామంలో తగినంత శానిటేషన్ సిబ్బంది లేకపోవడమే సమస్యలకు కారణమని సిపిఎం పార్టీ నాయకులు పేర్కొన్నారు. సిబ్బందిని సరిపడగా నియమించాలని, రోడ్లు – డ్రైనేజీలు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు.

**-ఇసుక రవాణా ఇబ్బందులు పరిష్కరించాలి...** ఇసుక రవాణా వలన గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని, రవాణాదారులకు తగు సూచనలు ఇవ్వాలని సిపిఎం నాయకులు కోరారు.

**-సిపిఎం వినతిపత్రం సమర్పణ..** ఈ మేరకు ధవళేశ్వరం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి కర్రి. రామకృష్ణ, గ్రామ కార్యదర్శి పడాల రామకృష్ణ, సభ్యులు ఎస్.ఆర్. మోహన్, వి. పెరయ్యలింగం, బి.ఎస్. ప్రకాష్, సాయి ప్రసాద్ పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా

**- పండగ వాతావరణంలో మార్కెట్ కమిటీ ప్రమాణం**



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** రైతాంగ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ పనిచేస్తూ ముందుకు సాగాలని డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు),పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్పలు అన్నారు. సామర్లకోట వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం సామర్లకోట రైతు భవన్‌లో మంగళవారం పండగ వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామర్లకోట పట్టణం పేరుకు అభివృద్ధి చెందిన గుర్తింపు పొందినా ఇక్కడ రైతాంగం ఎక్కువ అన్నారు. దానితో ఇక్కడ వ్యవసాయ మార్కెట్ కమిటీకి ఎంతో ప్రాధాన్యత ఉన్నదన్నారు. దానిని దృష్టిలో పెట్టుకుని రైతులకు విలువైన సేవలు అందిస్తూ వారి ఇబ్బందులు పరిష్కరించే దిశగా కృషిచేసి మార్కెట్ కమిటీకి మంచి గుర్తింపు తీసుకు రావాలన్నారు. అనంతరం నూతన పాలకవర్గ సభ్యులచే మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, కాకినాడపార్లమెంటరీ తెలుగు రైతు కన్వీనర్ పాలకుర్తి శ్రీనివాసచార్యుల చౌదరి (శ్రీనుబాబు) ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా అందుగుల మణి కుమారి జార్జ్ చక్రవర్తి, వైస్ చైర్మన్‌గా సిద్దు వెంకటకృష్ణ భవనారాయణ, ఇతర డైరెక్టర్‌లు ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేసిన నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్నీ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ తదితరులు దుస్సాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అలాగే ఈకార్యక్రమంలో పెద్దాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, నియోజక వర్గ పరిశీలకులు బోళ్ళ వెంకట రమణ,బీజేపీ నియోజకవర్గ నాయకులు విత్తనాల వెంకట రమణ, ఎమ్మెల్యే తనయులు నిమ్మకాయల రంగనాగ్, పట్టణ తెదేపా అధ్యక్షులు బదుగు శ్రీకాంత్,గౌరవధ్యక్షులు అడబాల కుమారస్వామి, మాజీ ధర్మకర్తల మండలి చైర్మన్ కంటే జగదీష్ మోహన్, తెదేపా నాయకులు బలుసు వాసు, నూనె రామారావు, జనసేన జిల్లా నాయకులు పిట్టా జానకి రామారావు,పట్టణ అధ్యక్షులు సరోజ వాసు,నాయకులు గోల్తి సత్యనారాయణ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం




కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక సాంబమూర్తినగర్ గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ది.16-09-2025 ప్రపంచ ఓజోన్ దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జీ కళాశాలల అకడమిక్ డైరక్టర్ డా॥ బి.యి.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ భూమిపై జీవరాశి మనుగడకు ఓజోన్ కూడా ఒక కారణం అన్నారు. 1994లో ఐక్యరాజ్య సమితి సెప్టెంబర్ 16ను ఓజోన్ పరిరక్షణ దినోత్సవంగా ప్రకటించింది అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ కరుణ మాట్లాడుతూ సైన్స్ నుండి గ్లోబల్ యాక్షన్ వరకు అనే నినాధంతో ఈ సంవత్సరం ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ఓజోన్ పొర ఆవశ్యకతను వివరించి కాపాడటానికి మనం తీసుకోవలసిన చర్యలను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా॥ ఆళ్ళపాటి శ్రీనివాస్, అసిస్టెంట్ ప్రొఫెసర్, జెఎన్టీయు కాకినాడ ముఖ్య అతిధిగా విచ్చేసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిధి డా॥ ఆళ్ళపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ 2050 సంవత్సరం నాటికి అన్ని దేశాల ప్రభుత్వాలు మాంత్రియల్ ప్రొటోకల్‌ను సమర్ధంగా అమలుచేసి ఓజోన్ పొరను మెరుగుపరచటమే ముఖ్య లక్ష్యం అని అన్నారు. మోటారు వాహనాలు పెరగడం, పరిశ్రమల కాలుష్యం అధిక శాతం మంది ఏసీలను వినియోగించడం వలన ఓజోన్‌పొర క్షీణించిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గోన్న కేసరి. శ్రీనివాసరావు, ఇూాజుూు జిల్లా కో-ఆర్డినేటర్ మాట్లాడుతూ ఓజోన్ పరిరక్షణ అనే అంశం మీద నిర్వహించిన వ్యాసరచన చిత్రలేఖనం, మోనోయాక్టింగ్ పోటిలలో వివిధ పాఠశాలలు, ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు పాల్గోన్నారని వారిలో గెలుపొందిన విద్యార్థినులకు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ, జి.నాగశ్రీకాంత్,ముఖ్య అతిధి డా॥ ఆళ్లపాటి శ్రీనివాస్ చేతులమీదుగా ప్రసంసాపత్రాలను అందించారు. పిల్లిగోవిందరాజులుAPCOST రిసోర్స్ పర్సన్ తోలుబొమ్మలాటను ప్రదర్శించి ఓజోన్ పొర మరియు ప్రకృతి పరిరక్షణ ఆవశ్యకతను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్.అధికారి పి.సురేఖదేవి, ఫిజికల్ డైరెక్టర్ యన్. సత్యవతి, కె.పి.ఎల్‌లత, APCOST రిసోర్స్ పర్సన్ విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వినూత్నంగా ఆలోచిస్తేనే మనుగడ

**- ఆదిత్య వేద 2కె 25లో**
**డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా.మేడపాటి శ్రీనివాసరెడ్డి**

**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ లో "వేద 2కె 25" జాతీయ స్థాయి టెక్ ఫెస్ట్ విజ్ఞానదాయకంగా ముగిసింది. విద్యార్థుల మేధకు పదునుపెట్టి తయారు చేసిన పలు ప్రాజెక్టులు సృజనాత్మక భావాలకు నూతన ఆలోచనలకు అద్దంపడుతూ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యూనివర్సిటీ డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. మేడపాటి శ్రీనివాసరెడ్డి, మాట్లాడుతూ విద్యార్థులు నేడు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న ఆవిష్కరణలను విశేషాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని వాటిని కూలంకషంగా అవగాహన చేసుకోవాలని సూచించారు. మునుపు రోబోలతో పోటీపడే విధంగా మన ప్రజ్ఞను పెంచుకోవాలని అనేవాళ్ళు కానీ నేడు ఏ.ఐ.తో తీవ్రపోటీ ఏర్పడింది అని వినూత్నంగా ఆలోచిస్తేనే మనుగడ సాధ్యం అని లేకుంటే వెనుకబడిపోతారు అన్నారు. వైస్ ఛాన్సలర్ ప్రో. ఎం.బి.శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంత చక్కటి వేదికలో పాల్గొనడమే అభినందనీయం అని భావి ఇంజినీర్ల సృజనాత్మక ఆలోచనలను ఆవిష్కరణలు వేదకు విజ్ఞాన కాంతులని అందించి మరింత వన్నె తెచ్చాయి



అని అభిప్రాయపడ్డారు. వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపిక, ప్రశంసా పత్రం నగదు బహుమతులను అందించారు. విజేతలకు అభినందనలు తెలియజేశారు. ప్రో. వైస్ ఛాన్సలర్ డా.ఎస్. రమాశ్రీ, డా.ఆదిరెడ్డి రమేష్,డా.రవి తంగజన్, రిజిస్ట్రార్ డా.జి.సురేష్, వేద - 2కె 25 కో. ఆర్డినేటర్ డా. డి.కిషోర్, వివిధ విభాగాల డీన్‌లు విభాగాధిపతులు ఉపాధ్యాయ సిబ్బంది వివిధ యూనివర్సిటీలు, కళాశాలల నుండి వచ్చిన విద్యార్థులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే సెలబ్రేషన్స్





పెరవలి, మేజర్ న్యూస్ : ప్రముఖ ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినోత్సవం సందర్భంగా పెరవలి మండలం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 15 వ తేదీ సోమవారం పెరవలి మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి పుట్టినరోజు వేడుకలను నిర్వహించి ఇంజనీర్స్ డేను ఘనంగా నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న పలువురు వక్తలు మోక్షగుండం విశ్వేశ్వరయ్యగారి సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పెరవలి మండలంలో పనిచేయుచున్న ఇంజనీర్సను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా పిడిజి మాదిరెడ్డి బాబు జీ రావు, ఎంపీపీ కార్చెర్ల సీతారాం ప్రసాద్, మండల అభివృద్ధి అధికారినీ కేయుఆర్ఎల్ పద్మజ, తాసిల్దార్ కే నిరంజన్ లు ముఖ్య అతిధిలుగా హాజరై ఎలక్ట్రికల్ ఏఈ ఎం డేవిడ్ నిచ్చల్, పంచాయతీరాజ్ ఏఈ భగవన్నారాయణ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి కుమార్, హౌసింగ్ ఏఈ సతీష్, ఇరిగేషన్ ఎఈ వర్క్ ఇన్స్పెక్టర్ అడపా శ్రీనివాస్, పెరవలి మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెరవలి మండలం లయన్స్ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ కోలా సీతయ్యనాయుడు, సెక్రటరీ సలాది ఉదయభాస్కర రావు, నెంబర్లు కోటిపల్లి మురళీకృష్ణ, గాదిరాజు చంటిరాజు, యాతం రామకృష్ణ తదితరులతోపాటు మండల వ్యాప్తంగా వివిధ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది పాల్గొన్నారు.

# ఏజెన్సీలో 13 బెల్ట్ షాపులపై దాడులు

**- 96 మద్యం సీసాలు స్వాధీనం**



**రంపచోడవరం ,మేజర్ న్యూస్ :** రంపచోడవరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 13 బెల్ట్ షాపులపై కేసులు నమోదు చేసి, 13 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 96 మద్యం సీసాలను స్వాధీన పర్చుకోవడం జరిగిందని రంపచోడవరం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ మంగళవారం తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్, రంపచోడవరం సబ్ కలెక్టర్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ ఆదేశాలు మేరకు రంపచోడవరం అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆధ్వర్య ంలో గంగవరం మండలంలో విస్తృత దాడులు నిర్వహించినట్టు ఎక్సైజ్ సిఐ శ్రీధర్ పేర్కొన్నారు. గంగవరం గ్రామంలో 10 మద్యం సీసాలతో వీర వెంకట సత్యనారాయణ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. కాగా ఎఇఎస్‌టిఎఫ్ టీమ్ జరిపిన దాడుల్లో గంగవరం మండలం కొత్తాడ గ్రామంలో ఏడు మద్యం సీసాలతో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. కాగా సెప్టెంబర్ మొదటివారం నుండి రంపచోడవరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 13 బెల్ట్ షాపులపై కేసులు దాడులు నిర్వహించామన్నారు. అక్రమంగా మద్యం అమ్మకాలు సాగిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి, 13 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి నుండి 96 మద్యం సీసాలను స్వాధీన పరుచుకోవడం జరిగిందని తెలిపారు. ఎవరైనా అక్రమ బెల్ట్ షాపులు నిర్వహిస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని, బెల్ట్ షాపులపై దాడులు మరింత విస్తృతం చేస్తామని, ఎవరి వద్దనైనా బెల్ట్ షాపులు సమాచారం ఉంటే రంపచోడవరం ఎక్సైజ్ స్టేషన్ కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేసారు. అదేవిధంగా నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వివిధ నాటసారా కేసుల్లో ముద్దాయిలుగా ఉన్న ఎనిమిది మంది వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ చేయడం జరిగిందని ఎక్సైజ్ సిఐ శ్రీధర్ తెలిపారు.

# ఈ-క్రాప్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి

– అధికారులకు జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ఆదేశం



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ధాన్యం సేకరణ ప్రక్రియలో కీలక పాత్ర పోషించే ఈ-క్రాప్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ 2025-26లో ధాన్యం సేకరణ సన్నద్ధతలో భాగంగా చేపట్టాల్సిన చర్యలపై మంగళవారం కాకినాడ కలెక్టరేట్ నుంచి జేసీ రాహుల్ మీనా.. వ్యవసాయం, పౌరసరఫరాలు, సహకార, ఏపీఈపీడీసీఎల్, లీగల్ మెట్రాలజీ, ట్రాన్స్‌పోర్ట్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ- క్రాప్ నమోదు, సిబ్బంది నియామకం, శిక్షణ కార్యక్రమాలు, రైతులకు అవగాహన కార్యక్రమాలు, రైతు సేవ కేంద్రం వారిగా గోనెసంచుల నిల్వలు, హమాలీలు, రైస్ మిల్లులు తనిఖీలు వంటి అంశాలపై ఈ సందర్భంగా జేసీ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం సేకరణ ప్రక్రియ సక్రమంగా జరిగేందుకు అధికారులు అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో ఈ-క్రాప్ వివరాలు అత్యంత కీలకమైన నేపథ్యంలో జిల్లాలో ఈ- క్రాప్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. రైతులు పండించిన పంట రకం, సాగు విస్తీర్ణం వివరాలను క్షేత్రస్థాయి సిబ్బంది సక్రమంగా నమోదు చేసేలా చూడాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 60 శాతం ఈ-క్రాప్ నమోదు పూర్తయిందని, మిగిలిన రైతుల వివరాలను కూడా ఈ-క్రాప్‌లో నమోదు చేయాలని జేసీ అధికారులకు స్పష్టం చేశారు. ధాన్యం సేకరణ కేంద్రంలో పనిచేసే సిబ్బంది నియమకం, సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు ప్రణాళిక ప్రకారం చేపట్టాలన్నారు. ధాన్యం సేకరణకు అనుగుణంగా అవసరమైన గోనె సంచులు రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. రైతు సేవా కేంద్రాలకు రైస్ మిల్లులను అనుసంధానం చేసే ప్రక్రియ చేపట్టి తనిఖీలు నిర్వహించాలని జేసీ రాహుల్ మీనా అధికారులకు సూచించారు. వీసీలో వ్యవసాయ శాఖ జేడీ ఎన్.విజయ్ కుమార్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ దేవులా నాయక్, డీఎస్‌ఓసత్యనారాయణ రాజు, డీసీవో బి.శ్రీనివాస రెడ్డి, ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ జి.ప్రసాద్, వ్యవసాయ శాఖ ఏడీఏలు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సేవా పక్షోత్సవాలను విజయవంతం చెయ్యండి



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** చిన్నయ్య దొర దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు పురస్కరించుకొని జరుపుకో నున్న సేవ పక్షోత్సవాలు ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు 15 రోజుల కార్యక్రమాలు చేపడుతున్నట్లు బీజేపీ పెద్దాపురం నియోజకవర్గ నాయకులు డా.గౌరకపూడి చిన్నయ్య దొర అన్నారు. పకత్సవాల నిర్వహణకు సంభందించి సామర్లకోట బీజేపీ పార్టీ కార్యాలయంలో డా. చిన్నయ్యదొర ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశము మంగళ వారం నిర్వహించారు. ఈ సమావేశంలో 15 రోజుల పాటు జరగబోవు కార్యక్రమాల గురించి చర్చించి వారు నిర్ణయాలు తీసుకున్నారు. పక్షోత్స వాల్లో భాగంగా రక్తదాన శిభిరాలు, స్వచ్ఛ అభియాన్, మేధావులతో సమావేశాలు, అమ్మపేరుతో మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్టు డా.చిన్నయ్యదొర చెప్పారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొని విజయవంతం చెయ్యాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పుప్పాల నాగ గోవిందు, మండల అధ్యక్షులు పెంకే పుష్పలత అరుణ్ ప్రకాష్, పెద్దా పురం పట్టణ అధ్యక్షులు బొలి శెట్టి రాంకుమార్, పెద్దాపురం మండల అధ్యక్షులు పోతుల ప్రభాకర్, ఉపాధ్యక్షులు కాళ్ళ లోవబాబు, కంచుమర్తి శ్రీను పాలిక మణికంత, తదితరులు పాల్గొన్నారు.

## చెక్ బౌన్స్ కేసులో నిందితుడికి 6 నెలలు జైలు

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా పిఠాపురంలో ఓ చెక్ బౌన్స్ కేసులో కింది కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ 12వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి తీర్పు నిచ్చారు. తీర్పు ప్రకారంగా నిందితుడికి 6 నెలల జైలు శిక్ష, అప్పు సొమ్ము చెల్లించకపోతే మరో మూడు నెలల జైలు శిక్షను ఖరారు చేశారు. పిఠాపురం నియోజకవర్గంలోని నాగులాపల్లి గ్రామానికి చెందిన కూతా ప్రకాష్‌రెడ్డి, పిఠాపురం పట్టణవాసి గన్నేరు ఈశ్వరరావు వద్ద రూ.3,85,000 అప్పుగా తీసుకున్నాడు. దీనిపై అతడు ఇచ్చిన చెక్ బౌన్స్ కావడంతో ఈశ్వరరావు 2019లో కోర్టులో కేసు వేశారు. దీనిపై 2022లో అదనపు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కూతా ప్రకాష్‌రెడ్డికి 6 నెలల జైలు శిక్ష, అప్పు చెల్లించని పక్షంలో మరో మూడు నెలల జైలు శిక్షను ఖరారు చేశారు. దీనిపై ప్రకాష్‌రెడ్డి అదనపు జిల్లా కోర్టుకు అప్పీలు చేసుకోగా, తాజాగా అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి శ్రీ హరి మంగళవారం కింది కోర్టు తీర్పును సమర్థిస్తూ అదే శిక్షను ఖరారుచేశారు.ఫిర్యాది తరపున బి.వి.వి.సత్యనారాయణరాజు వాదించారు.

# కాలపరిమితి జీవో రద్దుచేయాలని యనిమేటర్ల ధర్నా

– వివోఏలను శత్రువులుగా చూడడం అధికారులు మానుకోవాలి : సిఐటియు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** యానిమేటర్ల మూడేళ్ల కాలపరిమితి జీవోని రద్దు చేయాలని, బకాయి పెట్టిన మూడు నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని, పాడైన మొబైల్ స్థానంలో 5జి మొబైల్స్ ఇవ్వాలని ఆన్లైన్ వర్క్‌లు తగ్గించాలని, అక్రమంగా తొలగించిన వివోఏలను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఏపీ వివోఏ యానిమేటర్ల ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కాకినాడ జిల్లా డిఆర్డిఏ పిడి కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిఆర్డిఏ పిడి శ్రీనివాస్‌కి అందించారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గంగాభవాని, ఈశ్వరీబాయి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ మాట్లాడుతూ శాంతియుత ఆందోళన చేస్తున్న వివోఏలను పిడి కార్యాలయం లోనికి రానీయకుండా గేట్లు తాళాలు వేసి తోటి ఉద్యోగులను అవమానించడం, వర్షంలో సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తున్న మహిళా ఉద్యోగులు పట్ల నిరంకుశంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. తక్షణం వివోఏలను శత్రువులుగా చూడడం మాని, తోటి ఉద్యోగులుగా గుర్తించి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూటమి నేతలు వివోఏల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పి నేడు పట్టించుకోకపోవడం అన్యాయం అన్నారు. మెప్మాలో కాలపరిమితి రద్దు చేసినట్టు యానిమేటర్ల కాల పరిమితిని కూడా రద్దు చేసేంతవరకు పోరాడుతామని హెచ్చరించారు. స్త్రీశక్తి బకాయిలు యానిమేటర్ల వేతనాల నుండి రికవరీ చేయడం మానుకోవాలన్నారు. ఇచ్చే పదివేల వేతనం నెలల తరబడి బకాయి పెడితే కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. యానిమేటర్లతో కోళ్ళ అమ్మకాలు, పాల అమ్మకాలు, గేదెల కొనుగోలు వంటి అదనపు పనులు చేయించడం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న స్థానిక సమస్యల పరిష్కారం పట్ల పిడి స్పందన నిరాశజనకంగా ఉందని, ఈ పద్ధతి ఇలాగే కొనసాగితే రోజువారి ఆందోళనలకు యానిమేటర్లు సిద్ధపడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిన్నబుల్లి, మేరీ, సుశీల, ఈశ్వరి, దేవి, రత్నమాల, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేడు నన్నయలో డా.రెడ్డీస్ రిక్రూట్మెంట్ డ్రైవ్



**రాజానగరం, మేజర్ న్యూస్ :** 2024-25 విద్యా సంవత్సరంలో బి.ఎస్సీ/ఎం.ఎస్సీలలో కెమిస్ట్రీ లేదా బయోటెక్నాలజీ చేసిన విద్యార్థులకు ఆదికవి నన్నయ యూనివర్సిటీలో నేడు (17వ తేదీన) డా.రెడ్డీస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ తెలిపారు. మంగళవారం దీనికి సంబంధించిన వివరాలు ఆమె తెలియజేస్తూ డా.రెడ్డీస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ జరుగుతుందని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోని అర్హత గల విద్యార్థులంతా దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో బి.ఎస్సీ/ఎం.ఎస్సీలలో కెమిస్ట్రీ లేదా బయోటెక్నాలజీ పూర్తి చేసి, 10వ తరగతి నుండి పీజీ వరకు 60శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అర్హులన్నారు. బిఎస్సీ వారికి వార్షిక వేతనం 2.10 లక్షలు, ఎ.ఎస్సీ వారికి 2.60 లక్షలు వేతనం ఇస్తారని తెలిపారు. అలాగే ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు అవకాశం కల్పిస్తారని అన్నారు. రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారని చెప్పారు. అర్హత, ఆసక్తి ఉన్న విద్యార్థులు యూనివర్సిటీ ప్లేస్మెంట్ ఆఫీసర్ ఆచార్య బి. జగన్మోహన్ రెడ్డిని సంప్రదించాలని తెలియజేశారు.

## ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే శిరీష భాస్కర్



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** రాజవొమ్మంగి ప్రాథమిక సహకార వ్యవసాయ పరపతి సంఘం( పిఏసిఎస్) నూతన అధ్యక్షులుగా ముప్పన డింబకేశ్వరరావు ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ ఎం.శిరీషదేవి విజయ్ భాస్కర్ ముఖ్యతిధిగా విచ్చేయుచున్నారు. రాజవొమ్మంగి జయలక్ష్మి ఫంక్షన్ హాల్ వద్దబుధవారం ఉదయం 10.30 గంటలకు ఏర్పాటు చేసినట్లు మండల టిడిపి అధ్యక్షులు, ఏపీ ఐఐసి డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠంవిజయ్ భాస్కర్ హాజరు అవుతారన్నారు. అలానే ప్రమాణ స్వీకారం మహోత్సవానికి అందరూ హాజరు కావాలని మనస్ఫూర్తిగా కోరుతూ మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, నామినేటెడ్ పదవులు వచ్చిన నాయకులు,జడ్పీటీసీ ఎంపీటీసీ ,సర్పంచ్‌లు ,బీజేపీ నాయ కులు, జనసేన నాయకులు , ఎన్డీఏకూటమి నాయుకులు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు, మండలంలో ఉన్న అన్ని గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కమిటీ సభ్యులు, అనుబంధ కమిటీలు, మహిళా సోదరీ మణులు, అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని విజ్ఞప్తి చేశారు.

## పథకాల అమలు తీరు నిరంతరం పర్యవేక్షించాలి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** డివిజనల్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా డివిజన్ పరిధిలో అమలయ్యే సంక్షేమ పథకాల అమలు తీరును కమిటీ సభ్యులు నిరంతరం పర్యవేక్షించాలి అని కొత్తపేట డివిజన్ ఆర్డీవో పి.శ్రీకర్ అన్నారు. విజిలెన్స్ కమిటీ సభ్యులు ఎన్నికైన ర్యాలి గ్రామానికి చెందిన పాలింగ రవిచంద్ర ఆర్డీఓ పి.శ్రీకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్డీవోకు పుష్పగుచ్చం ఇచ్చి డివిజనల్ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీలో సభ్యునిగా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. డిఎంవిసి మెంబర్ పాలంగి రవిచంద్ర వెంట కొనాల అంబేడ్కర్ తదితరులు వున్నారు.

# పెరవలిలో అంతర్ జిల్లా మోటార్ సైకిల్ దొంగలు అరెస్టు



**-అరెస్టులో కీలకంగా వ్యవహరించిన పెరవలి పోలీస్ సిబ్బందికి రివార్డులు**

**-25 దొంగతనాల కేసులలో సుమారు 40 లక్షల విలువైన 26 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

**-పెరవలి పోలీస్ స్టేషన్‌లో వివరాలు వెల్లడించిన కొవ్వూరు డిఎస్పి జి.దేవకుమార్**

**పెరవలి, మేజర్‌న్యూస్** : పెరవలి పోలీస్ స్టేషన్ పరిధిలో 5 గురు అంతర్ జిల్లా మోటార్ సైకిల్ దొంగలను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కొవ్వూరు డిఎస్పి జి దేవకుమార్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 16వ తేదీ మంగళవారం పెరవలి పోలీస్ స్టేషన్ వద్ద జరిగిన మీడియా సమావేశంలో 25 కేసుల్లో చోరీకాబడ్డ సుమారు 40లక్షల రూపాయలు విలువచేసే 26 మోటార్ సైకిల్‌లను నిందితులు ఆరుగురి వివరాలు తెలియజేశారు. పెరవలి మండలం ఖండవల్లి గ్రామానికి చెందిన తుమ్మగంటి ధనుష్ తండ్రి రాంబాబు, నెక్కంటి యువరాజు తండ్రి శ్రీను, వనచర్ల శక్తి రాజు తండ్రి దుర్గారావు, కూనపురెడ్డి వీరబాబు తండ్రి ఏసు, కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం వామ్మంగి గ్రామానికి చెందిన అప్పిరెడ్డి పాపారావు తండ్రి కామరాజు లను మీడియా ముందు ప్రవేశపెట్టారు మరొక ముద్దాయి కాకినాడ జిల్లా ప్రత్తిపాడు గ్రామానికి చెందిన విశ్వనాధుల దేవి శ్రీ ప్రసాద్ తండ్రి బాబ్జి ప్రస్తుతం పరారీలో ఉన్నాడని తెలియజేశారు. వీరిపై మోతారపు శివప్రసాద్ తండ్రి బాలకోటయ్య అను వ్యక్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలియజేశారు. నిందితులు ఇంటి వద్ద తాళాలు వేసి ఉన్న మోటార్ సైకిల్ లను రాత్రి కానీ పగలు సమయాల్లో గాని అతి చాకచక్యంగా దొంగిలించుకుని పోయే వారు అన్నారు. సెప్టెంబర్ 15వ తేదీ రాత్రి 9.30 నిమిషాలకు పెరవలి మండలం ఖండవల్లి వైన్ షాప్ వద్ద పెరవలి ఎస్ఐ ఎంకటేశ్వరావు తన సిబ్బందితో కలసి ఈ నిందితులను అరెస్టు చేశారని ఆయన తెలియజేశారు. ఈ ముద్దాయిలను అరెస్ట్ చేయడం ద్వారా 25 కేసులు ఛేదించామని వీటిలో పెరవలి 4, ఉండ్రాజవరం 1, రాజమండ్రి 3, బొమ్మూరు 1, పెనుగొండ 3, పెనుమంట్ర 2, ఇరగవరం 1, రావులపాలెం 3 ప్రత్తిపాడు 2 సామర్లకోట 2 తుని రూరల్ 1, విశాఖ 2, మొత్తం 26 మోటార్స్ సైకిల్ లను పై నిందితుల వద్ద నుండి రికవరీ చేయడం జరిగింది అని డి.ఎస్.పి దేవకుమార్ అన్నారు. తుమ్మగంటి ధనుష్, విశ్వనాథుల దేవిశ్రీప్రసాద్, మరియు అప్పిరెడ్డి పాపారావు అలియాస్ పవన్ వీళ్ళు ముగ్గురు కలిసి బైక్ నేరాలు చేస్తూ ఉండేవారని దేవిశ్రీ ప్రసాద్ మీద పాత కేసు ఉండటం వలన పరారీలో ఉన్నాడు అన్నారు.

వీళ్ళు ముగ్గురిని చూసి ధనుష్ తమ్ముడైన నెక్కంటి యువరాజు అన్నయ్యలాగా మనం కూడా మోటార్ సైకిల్ దొంగతనాలు చేసిఅమ్ముకుని డబ్బులు సంపాదించు కోవాలని అనుకొని వనచర్ల శక్తిరాజు, మరియు కూనపురెడ్డి వీరబాబు తో కలిసి సుజికి యాక్సెస్ మోటార్ సైకిల్లు దొంగతనాలకు పాల్పడేవారు. వీరు దొంగిలించిన మోటార్ సైకిల్‌లు అన్నీ వాళ్ళ వద్ద పెట్టుకుని ఒక్కసారిగా అమ్ముకుందాం అనుకున్నారు. పై కేసు దర్యాప్తులో భాగంగా నేర స్థలంలో లభించిన భౌతిక మరియు సాంకేతిక ఆధారాలు సాయంతో ముద్దాయిని గుర్తించి వారిని అరెస్టు చేసి తద్వారా 25 కేసులు చేదించి దొంగిలించిన 26 మోటార్ సైకిల్ లను రికవరీ చేస్తున్నాము అన్నారు.

# ఉన్నతాధికారులపై వ్యక్తిగత దూషణలు-కేసు నమోదు



**పెరవలి,మేజర్‌న్యూస్** : మల్లేశ్వరం గ్రామ సచివాలయంలో సెప్టెంబర్ 16వ తేదీ మంగళవారం పిజిఆర్ఎస్ లో వచ్చిన ఫిర్యాదును పై విచారణ నిమిత్తం వచ్చిన పెరవలి మండల ఉన్నతాధికారుల సమక్షంలో ఇరువర్గాల వ్యక్తులు బాహా బాహీకి దిగటంతో పాటు అధికారులను దుర్భాషలాడారు అని పెరవలి తాసిల్దార్ కే.నిరంజన్ మేజర్‌న్యూస్‌కు తెలియజేశారు. వివరాల్లోకి వెళితే పెరవలి మండల లెవెల్ కోఆర్డినేషన్ కమిటీలో పిజిఆర్ఎస్‌లో చేసిన ఫిర్యాదుపై క్షేత్ర స్థాయి పరిశీలన నిమిత్తం మల్లేశ్వరం సచివాలయంకు వెళ్లిన తహసిల్దార్ కే నిరంజన్, ఎంపీడీవో కేయూఆర్ఎల్ పద్మజ లు పోలీస్ సిబ్బంది సమక్షంలో ఇరువురి దస్తావేజులు పరిశీలిస్తుండగా ఇరు వర్గాలకు చెందినవారు ఒకరిపై ఒకరు భౌతికంగా దాడులు చేసుకోవడంతో పాటు అధికారులుపై వ్యక్తిగత దూషణలకు పాల్పడినందున అధికారుల విధులకు ఆటంకం కలిగించినందున పెరవలి పోలీస్ స్టేషన్ నందు ఎస్సై ఎం.వెంకటేశ్వరరావుకు మల్లేశ్వరం విఆర్ఓ శ్రీనివాస్ మరియు పంచాయితీ సెక్రటరీ బి.మోహిద్దిన్‌లు సదరు విషయమై తగుచర్యలు తీసుకొనవలసినది గా కోరుతూ ఫిర్యాదు చేశారు.

# జిల్లాలో 10,635 సంఘాలకు 636.97 కోట్ల డిజిటల్ సూక్ష్మ రుణ ప్రణాళిక




**-పిడి ఎన్.వి.వి.ఎస్ మూర్తి**

**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్** : తూర్పుగోదావరి జిల్లాలో 2025-26 సంవత్సరానికి గాను 10,635 సంఘాలకు ?636.97 కోట్ల డిజిటల్ సూక్ష్మ రుణ పథకం రుణాలు మంజూరుకై ప్రణాళిక సిద్ధం చేసినట్లు డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.వి.వి.ఎస్.మూర్తి తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిజిటల్ సూక్ష్మ రుణప్రణాళికపై బ్యాంకర్స్‌తో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్‌వివిఎస్ మూర్తి మాట్లాడుతూ,జిల్లాలో ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో 7586 స్వయం సహాయక సంఘాలకు ?507.54 కోట్ల రుణాలు బ్యాంకుల ద్వారా మంజూరు చేయడం జరిగినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి స్వయం సహాయక సంఘం నుండి ఇద్దరు మహిళా సభ్యులు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి, అందుకు అనుసరించి అవకాశం కల్పించే విధంగా రుణ సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని మహిళల ఆర్థిక సాధికారికతను పెంపొందించడమే లక్ష్యంగా రూపొందించిందన్నారు. స్వయం ఉపాధి పథకాల ద్వారా మహిళలు తమ స్వంత వ్యాపారాలు, చిన్న పరిశ్రమలు ప్రారంభించి, స్థిరమైన ఆదాయ సాధన ద్వారా కుటుంబాల జీవనోపాధిని మెరుగుపరచవచ్చు అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం మహిళలకు ఆర్థిక అవకాశాలు, సామర్థ్యాభివృద్ధి మార్గాలను అందిస్తూ, సమాన అవకాశాల కల్పనలో విశేషంగా కృషి చేస్తోందన్నారు. ఈకార్యక్రమంలో అదనపు పీడీ వై.సత్యం నాయుడు, బ్యాంక్ ఆఫ్ బరోడా డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఏ.వి. భాస్కరం, ఎల్.డి.ఎం కార్యాలయం సహాయ లీడ్ బ్యాంక్ మేనేజర్ జి. శ్రీధర్, యూబీఐ మేనేజర్ బీ.చిట్టిబాబు, డిపిఎంలు వై.జనార్ధనరావు,వి.హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు

## -వైద్యాధికారి నరేష్



**గండేపల్లి,మేజర్‌న్యూస్** : గండేపల్లి మండలంలో ఈనెల 17నుండి వచ్చేనెల 2 వరకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన స్వస్థనారీ స్వసక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ప్రత్యేకంగా స్త్రీల కొరకు అన్ని గ్రామాలలో 104 సంచార చికిత్స జరుగు రోజులలో ఈప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది, దీనిలో భాగంగా తల్లి బిడ్డల ఆరోగ్యం, టీకాలు కార్యక్రమం, పోషన్ అభియాన్, యువతుల ఆరోగ్యం(రక్త హీనత, నెలసరి పరిశుభ్రత ), అంటువ్యాధులు నివారణ, కాన్సర్ వ్యాధుల నిర్ధారణ, క్షయ నిర్ధారణ, మానసిక ఆరోగ్యం మొదలగు ప్రత్యేక పరీక్షలు ఉచితంగా నిర్వహించి, ఉచిత పరీక్షలు, ఉచిత మందులు పంపిణీ చేయడం జరుగుతుంది,ఈ అవకాశాన్ని ప్రజలు అందరు వినియోగించుకోవాలని గండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యధికారి డాక్టర్ కే వి నరేష్ కోరారులో స్పెషలిస్ట్ వైద్యుల సేవలు అందుబాటులో ఉంటాయి అని తెలిపారు.

# శాశ్వత లోక అదాలత్...

## ప్రజా ఉపయోగ సేవలపై సెమినార్



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్** : మంగళవారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నందు “శాశ్వత లోక్ అదాలత్ - ప్రజా ఉపయోగ సేవలు “ గ్రావతీఝఅవత్ నాశీని చాఝశ్రీఫ్ టశీతీ గాబఎశ్రీఅఏ ఫఅశ్రీఓఎ గావతీజఅఏవం ) గ్రాూఖ్రాఖూ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు సంబంధించిన వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థల అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్. శ్రీ లక్ష్మి మాట్లాడుతూ , విద్యుత్ సరఫరా, త్రాగు నీటి సరఫరా, పారిశుద్ధ్య, వైద్య, తపాలా, టెలిఫోన్, బ్యాంకింగ్ వంటి సేవలకు సంబంధించిన సమస్యలనుగ్రాూఖ్రాఖూ నందు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ తరహా వివాదాలలో కోర్టు ఫీజు లేకుండా రాజీ మార్గం ద్వారా సత్వర పరిష్కారం పొందవచ్చని ఆమె అన్నారు. సంబంధిత సంస్థల వారు ఈ విధమైన వివాదాలను ‘ ప్లాపస్’ ద్వారా దాదాపు కోటి రూపాయల వరకు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఉమ్మడి జిల్లాకు సంబంధించిన వివాదాలన్ని రాజమహేంద్రవరంలోని తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయస్థానంలో ఉన్న ‘ప్లాపస్’లో పరిష్కరింపబడతాయని తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌ను కలిసిన చైర్మన్ బి ఆర్ నాయుడు, టిటిడి బోర్డు సభ్యులు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, మేజర్ న్యూస్** : తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు బోర్డు మీటింగ్ నిర్వహించారు. అనంతరం తిరుమల చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ని టిటిడి పాలకమండలి చైర్మన్ బి ఆర్ నాయుడు ఆధ్వర్యంలో గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం చైర్మన్ బి ఆర్ నాయుడు జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ ఈ నెలలో విజయదశమి సందర్భంగా తిరుమలలో జరగనున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు విచ్చేయాలని గవర్నర్‌ను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్లు, తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.